# మానవులతో దేవుని నూతన సంబంధము

## The New Relatinship of God with Mankind




సారాంశము

ఎలా, ఎందుకు దేవుడు మానవులను సృజించెను:

దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రము లలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను ఆది. 2:7

దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించెను. ఆది. 1:27

ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లుగా దేవుడెవరిని ముందు ఎరిగెనో వారుతన కుమారునితో సారూప్యముగలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను రోమా 8:29

**దేవుని నిబంధన:** అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను ఆది. 2:17

అందుకు సర్పము - మీరు చావనే చావరు ... దేవతలవలె ఉందురు ఆది. 3:4, 5

అప్పుడు దేవుడైన యెహోవా -ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకని వంటివాడాయెను. కాబట్టి అతడు ఒక వేళ తన చెయ్యిచాచి జీవవృక్ష ఫలములను కూడా తీసికొని తిని నిరంతరము జీవించునేమో ఆది. 3:22

అప్పుడాయన ఆదామును వెళ్లగొట్టి ఏదెను తోటకు తూర్పు దిక్కున కెరూబులను, జీవ వృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను. ఆది. 3:24

## ఉపోద్ఘాతము

*ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, అలాగుననే మనుష్యులందరూ పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.* రోమా 5:12

ఆదాము, హవ్వలు దేవుని నిబంధనను మీరిన తరువాత పరిపక్వత చెందిన ప్రజలందరిలో కలిగిన మార్పును మనమర్ధము చేసికొనునట్లు; మొదటి మూడు పాఠములలో తెలిపిన లేఖనముల అధ్యయనము మనకు సహాయపడుతుంది. మనము “మంచి, చెడులను ఎరుగు” సామర్ధ్యము కలిగి ఉన్నాము. కాబట్టి క్రిందివ్వ బడిన హెచ్చరిక మన అనుదిన సవాలుగా ఉన్నది.

*చెడ్డదాని నసహ్యించుకొని మంచి దానిని హత్తుకొని యుండుడి.* రోమా 12:9

*కీడు వలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము* రోమా 12:21

*మీరు మేలు విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులునై యుండవలెనని కోరుచున్నాము.* రోమా 16:19

*వయస్సు వచ్చిన వారు అభ్యసముచేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు.* హెబ్రీ 5:14

పరిపక్వత చెందిన ప్రజలందరూ పాపము చేసి ఆత్మీయముగా దేవుని నుండి దూరమైనప్పటికి దేవుడుగానీ మనలను సృజించుటలోని ఆయన ఉద్దేశముగానీ మారలేదు. జీవాత్మలన్నీ ఇంకా ఆయన స్వరూపములోనే సృజింపబడుచున్నవి. మన ఆత్మలు దేవుని దగ్గర నుండి; మన స్త్రీ, పురుష శరీరములు మంటి నుండి వచ్చినవి. దేవుడిచ్చిన సహజ వాంఛల తృప్తి కొరకు జీవన విధానమును వెదకి నేర్చుకొనుటకు మనలను కదలించు బలమైన సహజ అవసరతలతో ప్రజలందరూ జన్మించినారు. ఆయన ఉద్దేశములు నెరవేర్చుటకు దేవుడింకా మానవులకు నిబంధనలను ఇస్తూనే ఉన్నాడు.

“ఏదెను తోట” తరువాత స్త్రీ పురుషులు దేవుని స్థాయిలో మంచి చెడులను ఎరిగియున్నారు. మన ఆత్మ మన ఆలోచనల నెరుగును (1 కొరింథీ. 2:11) మనలను మనము పరీక్షించుకొనగలము (2 కొరింథీ. 13:5). మనము చేయదగినదని అనుకొనిన దానిని మనము చేయనట్లయితే, మన మనస్సాక్షులు అపరాధముతో కలుషిత మవుతాయి. ఈ సామర్ధ్యము యొక్క ఫలితము దైవ -మానవ సంబంధములో తీవ్ర మార్పును తీసికొనివచ్చినది.

## పాఠము

ఆదాయము నుండి మోషే వరకు ఉన్న మానవులతో, దేవుడెలా సంబంధమును కొనసాగించజూచినాడో తెలుపు దేవుని చారిత్రక వృత్తాంతమే, ఈ పాఠము కొరకైన సందర్భము.

ఈ కాలపు "దేవుని దృక్పథమును" తెలుపుటకు పరిశుద్ధాత్ముడు - అపొ స్తలుడైన పౌలును ప్రేరేపించినాడు. మనము ఈ పాఠమును చదువుతూ ఉండగా "మానవులతో దేవుని నూతన సంబంధము" యొక్క సంగతిని పరిపూర్ణముగా మన మనస్సులలో ఉంచుకొనవలెను.

*ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చిన దనుక పాపము లోకములో ఉండెను గానీ ధర్మ శాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపించబడదు. అయినను ఆదాము చేసిన అతిక్రమ మును బోలి పాపము చేయని వారి మీద కూడ, ఆదాము మొదలు కొని మోషే వరకు మరణమేలెను; ఆదాము రాబోవు వానికి గురుతైయుండెను.* *రోమా 5:13, 14*

ఈపాఠము కొరకైన సందర్భము కథైనందున, ఈ వృత్తాంతమును చదువుటకు మనము సరైన బైబిలు వ్యాఖ్యాన సూత్రములను అన్వయించవలసిఉన్నది. కథానాయ కుడు దేవుడు. ప్రతినాయకుడు (విరోధి)సాతాను. తన రాజ్యములో పిల్లలుగా ఉండుటకు మానవులను సృజించుట కొరకైన దేవుని ఉద్దేశము కథాంశము. ఈ కథాంశము యొక్క తీర్మానము సీనాయి కొండ మీద మోషే దేవుని సంధింపక ముందు చరిత్ర కాలములో ముగింపబడలేదు. "ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడా పరలోకము నుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై"నప్పుడు ఈ కథ ముగింపునకొస్తుంది (2 థెస్స. 1:1-6, 8). చెల్లని నిబంధన అని హెబ్రీ గ్రంథకర్త సూచించిన దానిని మోషే సీనాయి పర్వతము మీద పొందినాడు (నిర్గమ. 19:3-6; హెబ్రీ 8:7, 8, 13).

ఆదికాండము 1:1 నుండి నిర్గమ 20:26 మధ్యలో తెలుపబడిన సంకీర్ణ వృత్తాం తము యొక్క సంభాషణలో సాతాను ఒకసారి కనిపించినాడు. అతని ప్రత్యక్షత సర్ప రూపములో కనిపించినది (ఆది. 3:1-4). "సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాది యనియు సాతాననియు పేరుగల ఆదిసర్పము" (ప్రకటన 12:9) అని యోహాను గుర్తించినాడు. సాతాను మొదటి పని సాధారణమైనది; వాడు హవ్వను మోసగించి నాడు; అప్పుడు హవ్వ, ఆదాము దేవుని నిబంధనను మీరునట్లు అతనిని సమ్మతింప జేసినది (2 కొరింథీ. 11:3; 1 తిమోతి. 2:14; ఆది. 3:17). ప్రతిసారి చెడుకు బదులు మంచిని ఎన్నుకొనుటలో తప్పిపోవుట వలన మానవులు తమ్మును తాము శిక్షాపాత్రు లనుగా చేసికొనుట, తదనుగుణముగా వచ్చిన ఫలితము. "లోకమంతటిని దూర పరచుట"లో ఇది సాతాను యొక్క మొదటి చర్య. ఈ కథలో విరోధిగా వాడి పని అంతము కాలేదు. మానవులపై మరణాధికారము ఇవ్వబడుట, మొదటి ప్రత్యక్షపు ఫలితము. ఆదాము నుండి మోషే వరకు మరణమేలినది. వాస్తవానికి, మరణ భయము, యేసుక్రీస్తువచ్చువరకు "సార్థకమైన, ఫలవంతమైన" జీవితములు జీవించు ధైర్యమును దొంగిలిస్తూ ఉంది (2 పేతురు 1:8). యేసు మానవావతార జీవితము, "అంత్యదినములలో" జీవాత్మల కొరకు "కృపాసత్యము"లను ఇచ్చునట్లు దేవుని బల పరచినది (యోహాను 1:17).

*కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవిత కాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయన కూడా రక్త మాంసములలో పాలివాడాయెను.* *హెబ్రీ 2:14, 15*

నాయకుడైన దేవుడు తన కథనందు చాలా చురుకుగా ఉన్నాడు. ప్రతి "ఆత్మ" దేవుని దగ్గర నుండి వచ్చుట వలన మానవజాతి నందు ఆయనకు స్థిరమైన ఆసక్తి ఉంది. ముందుగా నిర్ణయించిన తన దయాసంకల్పమును బట్టి, ఒక్కరి మీద కూడా సాతాను మరణాధికారము కలిగి యుండవలెనని ఆయన కోరుకొనుటలేదు (1 తిమోతి 2:3-6; 2 పేతురు 3:9). అయినప్పటికి, బానిసలనో, దూతలనో లేక మరమనుషులనో ఆయన కోరుకొనక పిల్లలు కావలెనని కోరుకొనుట వలన, తన నిబంధనలయందలి శాసనములను మరియు తనతో వ్యక్తిగత సహవాసమును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు ప్రతి వ్యక్తికి అవకాశము ఇవ్వబడినది. దీనిలో దేవుడు పరిశుద్ధుడు అను కఠిన వాస్తవమును అర్థము చేసికొనవచ్చును. (1 పేతురు 1:14; హెబ్రీ 12:14). ఆయన స్వభావము పరిశుద్ధమైనదవుటవలన ఆయన ప్రవర్తన న్యాయమైనదిగా ఉన్నది. దేవుడు నీతిమంతుడవుట వలన ఆయన ప్రవర్తన న్యాయమైనదైయున్నది. యెషయా అను ప్రవక్త దేవుని గూర్చి ఇలా ప్రకటించినాడు. "సైన్యములకధిపతియగు యెహోవాయే తీర్పు తీర్చి మహిమపరచబడును. పరిశుద్ధుడైన దేవుడు నీతినిబట్టి తన్ను పరిశుద్ధ పరచుకొనును" యెషయా 5:16. పరిపక్వత చెందిన ప్రజలు తమ ప్రవర్తనయందంతట బాధ్యత వహించుట వలన యోహాను తెలిపిన సందిగ్ధత వాస్తవ మైనది.

*మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమాన మేమనగా -దేవుడు వెలుగై యున్నాడు; ఆయన యందు చీకటి ఎంత మాత్రమును లేదు. ఆయనతో కూడా సహ వాసముగలవారమని చెప్పుకొని చీకటిలో నడిచిన యెడల మనమబద్ధమాడుచు సత్య మును జరిగింప కుందుము.*

*1 యోహాను 1:5, 6*

చెడుకు బదులు మంచిని ఎన్నుకొనుటలో దేవుని ద్వారా బాధ్యత కలిగి యుండుట మానవ సమస్య. దేవుని నీతిననుసరించి ఏది మంచో మనము నేర్చు కొనుచున్నప్పటికి మనము బాధ్యత కలిగి యున్నాము. దేవుడు మనలను బాధ్యులను చేయుటయే కాక, మనము మంచి అని నమ్మిన దానిని చేయనప్పుడు మన మనస్సులు, మనస్సాక్షులలో మనలను మనము నిందించుకొంటాము (రోమా 2:14, 15; యాకోబు 4:17). ప్రతివారు మనస్సు, మనసాక్షి కలిగి యుండుట వలన, వారి మనస్సాక్షులను పట్టించుకొననప్పుడు ప్రతి వారు అపరాధ భావము పొందుతారు. అయితే కొందరు సత్యమునకు విరుద్ధముగా "వాతవేయబడిన" మనస్సాక్షి కలిగి యున్నారు. కొందరు దేవుని ప్రజలు బలహీన మనస్సాక్షి కలిగియుండగా మరికొందరు వారి

మనస్సులు, మనస్సాక్షులను అపవిత్రపరచుకొనియున్నారు (1 తిమోతి 4:1,2; తీతు 1:15, 16; 1 కొరింథీ. 8:10; రోమా 14:23; ఎఫెసీ. 4:17-19). మంచి మరియు చెడు ప్రవర్తనను నిర్ణయించుటకు దేవుని నీతి ప్రామాణిక కొలతయై యున్నది. "ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును -గానీ దేవుడు సత్యవంతుడు కాక తీరడు" రోమా 3:4.

పిల్లలు వారి యౌవ్వన జీవిత దశలో పరిపక్వత చెందిన తరువాత, మానవ కుటుంబములలో తలిదండ్రులు పిల్లల మధ్య ఉన్న సంబంధము లాంటి సహవాస సంబంధము దేవుడు మానవులకు మధ్య ఉన్నది. దేవుడు తాను సృజించిన ప్రజల పట్ల కలిగియున్న ఆశనే తలిదండ్రులు తమ పిల్లల పట్ల కలిగి ఉంటారు. తమ పిల్లలు వారికి పుట్టినందుకు, వారు తలిదండ్రుల పట్ల గౌరవము కలిగి ఉండాలని మరియు పిల్లల కొరకు వారు చేసిన నిబంధనలలో వారు నిలిచియుండాలని ఇరు పక్షాల వారి ఆశ. ఇరు పక్షాల వారి నిబంధనల యొక్క గురి, వారి పిల్లల సహజ అవసరతలను తృప్తిపరచుట మరియు మహిమగల పిల్లలుగా వారెలా అభివృద్ధి చెందవలెనో నేర్పించుట. తండ్రియైన దేవుడు మరియు తలిదండ్రులు సంతోషకరమైన కుటుంబమును నిర్వహించవలెనని కష్టపడుచున్నారు.

యౌవ్వనుల మనస్సులు, మనస్సాక్షులు పరిపక్వత చెందుచున్న దశలో ప్రతి సంబంధములోను సమస్య తలెత్తుతుంది. వారు మంచి చెడు అని నమ్ము దాని విషయంలో వారి ప్రవర్తనను బట్టి వారి మనస్సులో న్యాయ పోరాటం ప్రారంభమవు తుంది. వారి మనస్సులలో మంచి లేక చెడు అని నమ్ము దానిని బట్టి వారి మన స్సాక్షులు, వారి ప్రవర్తనపై తప్పు మోపటమో లేక తప్పు లేదని చెప్పటమో చేస్తాయి. వారు మంచి అనుకున్న దాని ప్రకారము అతడు, ఆమె ప్రవర్తించనప్పుడు, వారి మనస్సాక్షి అపరాధ భావముతో వాతవేయబడుతుంది. ఈ విధముగా ఆదాము నుండి మోషే వరకు మరణమేలినది. దేవుని నిబంధనలో దైవ నియమము ప్రజలు పాపులని ఒప్పించకపోయినప్పటకి; దేవుని నిబంధన, చట్టమును కలిగి ఉంటుంది. అయితే అది మోషే ధర్మశాస్త్ర వర్గమునకు చెందినది కాదు (ఆది. 26:5). అది కొత్త నిబంధనలో వలె జీవనియమమై యున్నది (మత్తయి 7:29; రోమా 8:1, 2; 1 కొరింథీ. 9:21. గలతీ. 6:2; హెబ్రీ. 10:16). ఈ అంశము మరొక పాఠములో తీసికొనబడినది; అయినప్ప టికి, మన **శరీరముల** కొరకైన **ప్రకృతి నియమము**వలె, అదే వర్గమునకు చెందిన మన **ఆత్మలకు** సంబంధించిన **జీవనియమము**లను మనమర్ధము చేసికొనవలెను. చట్టము మీరుట వలన ఈ రెంటిలో ఏది పట్టించుకొనదు, కానీ నిరంతరము ఇష్టపూర్వకముగా అతిక్రమించు వారిపై మరణమేలుతుంది.

అపరాధము, ఘనత మహిమ కొరకైన ప్రజల సహజ అవసరతలను దొంగిలి స్తుంది. ఘనత, మహిమ అనేవి ఆత్మకు సంబంధించి చాలా బలమైన అవసరతలు. ప్రజలు తమ సహజ అవసరతలకు తృప్తిని పొందనప్పుడు చింతిస్తారు. చింతించే ప్రజలు దేవుని, తలిదండ్రులను మరియు ఇతరులను కూడా బాధపెడతారు. ఈ గంటలో సాతాను రాజ్యములో ఇదే జరుగుతుంది. చింతించే ప్రజలు వారి సహజ అవసరతల తృప్తిని వెదకుతారు. లోక సమాజములో పరిపక్వత చెందిన ప్రజలు దేవుని సముఖము నుండి తోలివేయబడినారు. వారిలో చాలా మంది తిరిగి దేవుని యొద్దకు వచ్చుటలో తప్పిపోయినారు. ఈ జీవాత్మలతో దేవుడు, తలిదండ్రులు, సమాజములు పోరాడుతున్నారు. వారు తన సహవాసములోనికి తిరిగి రావాలని దేవుడు కోరుకొంటున్నాడు. దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుబాధ్యత దేవుని ప్రజలకు ఇవ్వబడినది. తన పనిని కొనసాగించాలని యేసు సంఘమునకు ఆజ్ఞాపించినాడు (మత్తయి 4:23; 28:18-20; 1 కొరింథీ. 15:58; 1 పేతురు 3:15).

పై ఊహను ఆధారము చేసికొని "మానవునితో దేవుని నూతన సంబంధము"లోని కష్టములను మనమర్ధము చేసికొనవచ్చును. మానవులను సృజించుటలో దేవుడు కాని, దేవుని ఉద్దేశము కానీ మారదు. దేవుని దూషించు సాతానుడు, తెరమీదకు వచ్చి మనుష్యులు, దేవుని వలె మంచి చెడులను సరిగా నిర్వహించు సామర్ధ్యము పొంద కుండ చేసినాడు. ఏదెను తోటలో దేవునితో ఆదాము హవ్వలకు ఉన్న సహవాసము నుండి ఆయన వారిని వెళ్లగొట్టినప్పటికి మరియు సృష్టింపబడిన వస్తువులన్ని నాశనము నకు లోపరచబడినప్పటికి, ఆయన ఉద్దేశము అదే విధముగా ఉన్నది. "అతడు ఒక వేళ తన చెయ్యిచాచి జీవవృక్ష ఫలమును కూడా తీసికొని తిని నిరంతరము జీవించు నేమో" ఆది. 3:22 అని దేవుడు ప్రకటించిన తరువాత యుగముల అనంతరము రోమాలోని పరిశుద్ధులకు క్రింది సంగతి వ్రాయబడినది. "జీవవృక్షము" (ఆది. 3:24)నకు మానవుని మార్గమును నిరోధించిన సమయములోనే దేవుడు చేసిన కొన్ని గొప్ప కదలికలను ఈ లేఖనము వివరిస్తుంది.

> *దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టు చున్నది. ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింప బడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణ కలదై, స్వేచ్ఛగా కాక దానిని లోబరచిన వాని మూలముగా వ్యర్ధపరచబడెను. సృష్టియా వత్తు ఇది వరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవ వేదన పడుచున్నదని యెరుగు దుము. అంతేకాదు, ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము కూడా దత్త పుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచనకొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము.* రోమా 8:19, 23

సృష్టించబడిన ఇతర వస్తువులతో పాటు మన శరీరములు కూడా మరణమునకు, నాశనమునకు లోపరచబడినవి (1 కొరింథీ. 15:22). సాతాను రాజ్యములో ప్రజలను మరణ భయము ఏలుతుంది (ఎఫెసీ. 2:1-3). అయినప్పటికి పాపుల ఆత్మలు కూడా దేవుని స్వరూపములో

దేవుని యొద్ద నుండి వచ్చినవి. ఆ ఆత్మలు ఇంకా, మహిమ, ఘనత, మెప్పు, లైంగిక సంబంధము మరియు సాంఘిక, భౌతిక భద్రత అను సహజ అవసరతలు కలిగియున్నవి. మత్తయి 6:25-34; రోమా 2:6-11; 1 కొరింథీ. 7:3-5; 1 పేతురు 1:7 చూడండి. వారు పుట్టిన దగ్గర నుండి గిట్టే వరకు ఈ అవసరతలను తృప్తి పరచుకొనుటకు చూస్తూనే ఉంటారు. అయినప్పటికి, వారు శరీరముల నుండి వెడలిపోయిన తరువాత వారి “ఆత్మల” అవసరతలను తృప్తి పరచుకొనుటకు దేవుని వాగ్ధానములయందు నిరీక్షణయుంచుతారు (రోమా 8:24, 25).

ఇది నేడు లోక రాజ్యములోని జీవము యొక్క వివరణ మరియు ఆదాము నుండి మోషే వరకు దేవుని నిబంధనల యందలి విశ్వాసము ద్వారా జీవించని ప్రజల కొరకు ఉన్న పరిస్థితి యొక్క వివరణ. ఆదాము దగ్గర నుండి మోషే వరకు ఉన్న దేవుని కథ నుండి దైవ మానవ నూతన సంబంధము యొక్క “వాస్తవ దృక్ప థమును” క్రైస్తవులు పొందవచ్చును. ఆది. 1:1 నుండి నిర్గమ. 18:27 వరకు దేవుని కథను పూర్తిచేయు వ్యక్తిగత వృత్తాంతములలో దైవ/మానవ కలయిక యొక్క సరియైన దృశ్యమును నిర్వహించు టకు ఇది మనము మనస్సులో ఉంచుకొనదగిన విశ్వాస నిర్మాణ వరుస ఆలోచనలలో నాలుగవది. ఆదాము నుండి మోషే వరకు “విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు” కృపచేత ఆయన నిబంధనల యందలి విశ్వాసము ద్వారా జీవించిన ప్రజలను దేవుడు దీవించినాడని కూడ మనము తెలిసికొనవలసిన అవసరం ఉన్నది (హెబ్రీ. 11:1-29). మెల్కీసెదెకు యాజకత్వమునందు ఈ సిద్ధాంతము (బోధ) ఇవ్వ బడినది. ఈ వరుస అంశముల అధ్యయనము నందు ఇది తరువాతి పాఠమైయున్నది.